చెవుల్ని కప్పిన నల్లని జుత్తు మధ్యనుండి రెండురాళ్లు ఎర్రగా మెరుస్తూ వుంటాయి!

అప్పుడే చింతపండు పెట్టి తోమిన కొత్త ఇత్తడి సిబ్బిలా అతి శుభ్రంగా వుంటుంది చిన్నతల్లి.

చిన్నతల్లికి ఈ కాఫీ హోటలే కాకుండా 'బోర్డు' సైడు బిజినెస్సులు వున్నాయి. ఓడల మీదవచ్చే ఖరీదయిన మందు సీసాల్ని ఒడుపుగా సంపాదించి, మూడురెట్ల లాభానికి బ్రోకర్ల ద్వారా అమ్మించేస్తుంది!

ఎనిమిది రూపాయల రేటుమీద సింధియా జంక్షనులో ఎనిమిది వందల రూపాయలు వడ్డీలకు తిప్పుతోంది!

చిన్నతల్లి హోటేల్లో బొండాలు తిన్నవాడెవడూ మరి ఆ రుచి మరచిపోడు! ఆ రూటులో వచ్చేపోయే సిటీ బస్సు కండెక్టర్లూ, క్లీనర్లూ చిన్నతల్లికి పేరుపేరునా తెలుసు. ఎరువుల ఫ్యాక్టరీకి గంధకం తోలే ట్రక్కు డ్రయివర్లందరినీ చిట్టితల్లికి బాగా తెలుసు! 'బేసులో నేవీ వాళ్ళదగ్గరనుండి ఔటరు హార్బరులో కూలోళ్ళ వరకూ అందరూ చిన్నతల్లి హోటల్లో ఒకప్పుడు టీ నీళ్ళు తాగినోళ్ళే! అదీకాక ఆ చుట్టు ప్రక్కల సింధియా జంక్షను వరకూ టీ కొట్టేలేదు. అందుకే చిన్నతల్లి బేరానికి లోటుండదు. ఉదయం నుంచి రాత్రి రెండు గంటల వరకూ రెండుచేతులా నిండుగా ఆర్జిస్తోంది. అమె మెడలో వున్న జిగినీ గొలుసు లగాయతు

అంటూ శీత్కారంగా అప్పలసామి వైపుచూసి "ఒరేయ్! ముందు ఆడివ్వాల్సిన పద్దానుగణాలు పుచ్చుకో!" అంది సిసింద్రీగాడితో.

సిసింద్రీగాడు మాట్లాడకుండా ఓ సారి అప్పలసామి వైపుచూసి తర్వాత టేబిలుమీద ఖాళీ గళాసుల్ని తీసి బాల్చీలో పడేస్తున్నాడు!

అప్పలసామి లాగుజేబులోంచి పొగాకు రెమ్మతీసి రెండు వేళ్లతో ఒడుపుగా తట్టి ఇసుక దులిపేడు. తరువాత రెండుపళ్ల మధ్యా చిగురు బిగించి, ఈనె తీసి, పాయలు చేశాడు. చొక్కా జేబులోని కాగితం పొట్లంలోంచి పొత్తి తీసి రెమ్మల మధ్య ఇరికించి చుట్ట చుట్టేడు! దాని చిగురు పళ్లతో కొరికి ఉమ్మేసి తాపీగా అన్నాడు. నిన్నటి మాపులి టీతో కలిసి పద్దాలు గణాలు అయిందా! అయితే ఈ యేళతో రూపాయవుద్ది! ఏకంగా రేపు రూపాయి నోటిచ్చే స్తాన్లే! రేపు మన మామూళ్లు వసూళ్లవుతాయి!" మాటలు క్లుప్తంగా ముగించి ప్రక్కవాడి జేబులోంచి అగ్గి పెట్టెతీసి చుట్ట ముట్టించాడు.

"అదేం కుదర్దు! అరువు బేరాలతో ఇప్పటికే రెండొందల రూపాయలకి కాళ్ళొచ్చేయి. మీ కందరికి పెట్టుబడెట్టి పోసించటానికి నేనిక్కడేం నోట్లు ముద్దరెయ్యటం లేదు!" అంటూ అప్పలసామి వైపు తిరిగి కస్సుమంది చిన్నతల్లి:

